ఆకాశం ఒక్కటే; అవకాశాలు అనంతం.
ఒక్క అవకాశాన్ని జాగ్రత్తగా అందుకున్నారా...
మీ జీవితం ఇక నిశ్చింతగా మున్ముందుకే!
అలాంటి అనేక అవకాశాల కోసం ఈ పుస్తకం తెరవండి.

# ఆకాశం నీ హద్దురా!

సురేశ్ వెలుగూరి

# ఇండెక్స్


1 ▶ ఉన్నది ఒకటే జిందగీ – ఏం సాధించినా ... ఇక్కడే ... ఇక్కడే! 11

2 ▶ మీరెంత శక్తివంతులో మీకు తెలుసా? 15

3 ▶ నీకంటూ ఒక లక్ష్యం ... నీకంటూ ఒక విజయం 25

4 ▶ మీకున్న అర్హతలతో మీరేం సాధించే వీలుంది? 39

5 ▶ జీవన నైపుణ్యాల్ని పెంచుకోండి ఇలా! 43

6 ▶ విజేతల్ని సృష్టించే 15 పాయింట్ల ఫార్ములా 49

7 ▶ మీ అవకాశాల్ని మీరే ఇలా సృష్టించుకోండి! 56

8 ▶ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ నైపుణ్యాల్ని పెంచుకోండి! 60

9 ▶ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారా? 63

10 ▶ స్వయంశక్తితో ఎదిగే అవకాశాలు అనంతం 68

11 ▶ మనం దాటాల్సిన పెనుభయాలు 76

భవిష్యత్తు కృత్రిమ మేధస్సుదే: సుందర్ పిచాయ్ 84

12 ▶ మనసు కాస్త కలత పడితే ... 86

13 ▶ మీలోని లీడర్‌ని నిద్రలేపే 3 లక్షణాలు ... 88




# ఆకాశం నీ హద్దురా...
# అవకాశం వదలొద్దురా!



**మిత్రుడు** యరబెల్లి రజనీకాంత్ (socialpost.news) ఈమధ్య మాటల సందర్భంలో ఒక ప్రస్తావన తీసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పన్నెండో తరగతి దాకా నిర్బంధ విద్య బలంగా అమలవుతోంది. మనదేశంలో ఇది కాన్సెప్ట్ పరంగా అందరూ అంగీకరిస్తున్నదే అయినా, నిర్బంధంగా అమలు చేయడంలో మాత్రం వీలుకావడం లేదు. ఇందుకు కారణాలనేకం; అవిక్కడ అప్రస్తుతం.

దేశవ్యాప్తంగా కనీసం 12వ తరగతి దాకా (ఇంటర్మీడియట్, లేదా తత్సమాన విద్య) పూర్తిచేస్తున్న విద్యార్థుల సంఖ్య బాగా పెరుగుతోంది. వీరందరికీ జీవితం గురించి ఎంతో కొంత అవగాహన వుంటుంది. కానీ, ఎక్కువమంది విద్యార్థుల ఆలోచనలు వాస్తవ చిత్రానికి దూరంగా వుంటున్నాయి. ఇందుకు ప్రధాన కారణం విషయావగాహన లోపం అయితే, రెండోది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి సూచనలు, మార్గనిర్దేశనం లేకపోవడం. నిజానికి పదవ తరగతిలో చేరేనాటికే పిల్లలకు బతుకుతెరువు అంశాలపై కనీస స్పృహ కల్పించగలిగితే, ఆ ప్రభావం జీవితాంతం వుంటుందని జీవన నైపుణ్యాల నిపుణులు పేర్కొంటారు. ఇప్పుడిప్పుడే తల్లిదండ్రుల్లో ఈ దిశగా చలనం కనిపిస్తోంది. ఇది ఇంకా విస్తృతం కావల్సిన అవసరం వుంది.

పుట్టిన ప్రతి మనిషీ మాణిక్యం కాలేకపోవచ్చు; కానీ, తనను తాను మాణిక్యంగా మలచుకోవడానికి అందరికీ ఎన్నో అవకాశాలున్నాయి. అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి కాస్తంత చొరవ చూపించగలిగితే చాలు. ఇందుకు అనువైన దారిని చూపించగల తోడు లభిస్తే చాలు. ఈ పుస్తకం రూపొందించిన ప్రధాన ఉద్దేశం ఇదే! పదిహేనేళ్ల వయసు దాటిన పిల్లలకు జీవితం మీద ఒక భరోసా ఇవ్వడం; ఎలాంటి భయాల్లేకుండా, స్వేచ్ఛగా తమను తాము నిర్మించుకోగల శక్తినివ్వడం కోసం ... విస్తృత పరిశోధన ఆధారంగా ఈ విలువైన పుస్తకానికి రూపకల్పన చేశాం. అంతులేని అవకాశాలున్న ప్రపంచంలో ఎక్కడైనా జీవించడానికి మనుషులందరికీ హక్కుంది. 'ఆకాశం నీ హద్దురా, అవకాశం వదలొద్దురా' అని ఈ పుస్తకానికి పేరు పెట్టడం వెనుక వున్న ఉద్దేశం కూడా ఇదే! రండి, భూమ్మీద నుంచి అవకాశాల ఆకాశం లోకి అడుగుపెడదాం.

**- సురేశ్ వెలుగూరి**

# ఉన్నది ఒకటే జిందగీ ... ఏం సాధించినా ఇక్కడే, ఇక్కడే!

**మానవ జీవితాన్ని మించిన ఉత్కృష్టమైనది మరొకటి ఈ సృష్టి లోనే లేదు. ఎవరికైనా ఒకే ఒక్క జీవితం. పుట్టామా, పెరిగామా, పోయామా అనుకుంటే సరిపోదు. బతికామంటే బతికామనుకునే బతుకు వల్ల ప్రయోజనం లేదు. పుట్టామంటే ఏదోఒకటి సాధించాల్సిందే! అలాంటి సాధకుడికి మరణం లేనే లేదు. అనుభవించినా, అంతుచూసినా ఇక్కడే ... ఈ శరీరంలో జీవశక్తి వున్నంతవరకే! ఆతర్వాత మిగిలివుండేది మీ పని తాలూకు ఫలితం మాత్రమే!**

**సుప్రసిద్ధ రచయిత స్టీఫెన్ హాకింగ్** తన మరణానికి కొద్దిరోజుల ముందు ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనను ప్రపంచం లోని మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలకు కూడా చేర్చమని ఆయన మీడియాని, పౌరసమాజాన్నీ గట్టిగా అభ్యర్థించారు కూడా!

“మనకు కనిపిస్తున్న, మనం జీవిస్తున్న ప్రపంచం మాత్రమే నిజం. మరణం తర్వాత జీవితం అంటూ ఏదీ లేదు. జీవశక్తి మన శరీరంలో, ఆలోచనలో ప్రవహిస్తున్నంతవరకూ మాత్రమే మనం జీవించివున్నట్లు లెక్క. మన పనితీరు ద్వారా మనం జీవరాశికి ఇచ్చిపోయే జ్ఞానం మాత్రమే మరణా నంతరం కూడా మిగిలిపోయేది. పునర్జన్మ బయటెక్కడో లేదు. ఈ జన్మలో మీరు వదిలిపెట్టే జ్ఞానం అశరీరంగా మిమ్మల్ని ఇక్కడ వుంచడమే పునర్జన్మ. కాబట్టి, అనవసరమైన భయాల్ని, అపోహల్ని పక్కనపెట్టి, జీవరాశి మరింత సమున్నతంగా జీవించడానికీ, నిరంతరాయంగా కొనసాగడానికీ అవసరమైన పనులు చేయండి”.

హాకింగ్ ఈ ప్రకటన చేసిన తరువాత ప్రపంచవ్యాప్తంగా కొన్ని లక్షలమంది ఆయనతో ఏకీభవిస్తూ సందేశాలు పంపారు. సృష్టి, దైవం, కర్మల విషయంలో ఆయన అభిప్రాయాలతో విభేదించినవారు కూడా ... జీవరాశి భవిష్యత్ కోసం ఆయన చేసిన సూచనల్ని శభాష్ అన్నారు. ఇందుకు కారణం స్టీఫెన్ వాదనలో వున్న వాస్తవాలు. కోట్లాదిమంది ప్రజలు నిరంతరం సాగిస్తున్న జీవనపోరాటంలో వారి అనుభవాలు చెప్తున్న పాఠాలు కూడా ఇవే కావడంవల్ల.

హాకింగ్ మరో సందర్భంలో ఇలా అన్నారు. “జీవితం ఎంత కఠినంగానైనా కనిపించవచ్చు; కానీ, దాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన అవకాశాల్ని కూడా జీవితమే మనకందిస్తుంది. మనం నడిచే దారిలో ఎదురయ్యే ప్రతి సమస్యకీ ఏదో ఒక పరిష్కారం తప్పకుండా వుంటుంది. దానిని వెతుక్కోవ డమే మనం చేయాల్సిన పని. కొన్ని సందర్భాల్లో ఇది చాలా సమయం తీసుకుంటుంది; కొన్ని సమయాల్లో తక్షణం దొరికిపోతుంది. కానీ, పరిష్కారం అనేది ఒకటుందని మాత్రం ఖచ్చితంగా

# మీరెంత శక్తివంతులో మీకు తెలుసా?

**ప్రతి మనిషిలో బయటికి కనిపించేవీ, కనిపించనివీ అంటూ రెండు రకాల శక్తులుంటాయి. కనిపించే శక్తుల్ని బట్టి ఏ మనిషినీ అంచనా వేయలేం. అలాగని కనిపించని శక్తుల్ని ఉపేక్షించనూ లేము. ఒక్కోసారి కనిపించని శక్తులే పెద్దపెద్ద విజయాలకు కారణమవుతుంటాయి. ఇదిగో, ఈ వ్యాసంలో 'మీలోని ఆ కనిపించని శక్తుల' గురించి మాట్లాడుకుందాం. ఇది చదివాక మీరెంత శక్తివంతులో మీరే గుర్తిస్తారు.**

**తన** ఇంటి బయట శిథిలమైపోయివున్న ఒక రాతిగోడ మీద కూర్చుని, రేపు స్కూల్లో ఇవ్వాల్సిన ఉపన్యాసం గురించి ఆలోచిస్తున్నాడా పదమూడేళ్ల కుర్రాడు. అప్పటికే అతనిమీద స్కూల్లో చాలా గుసగుసలున్నాయి. అతనికి మాట్లాడడం రాదని, క్లాసులో ఒక మూలను ఇరుక్కుని కూర్చుంటాడని, ఎవరితోనూ పెద్దగా కలవడనీ ... ఇలా బోలెడు. అలాంటి కుర్రాడు తొలిసారి డిబేటింగ్ పోటీలో పాల్గొనడానికి తన పేరు నమోదు చేయించుకున్నాడని తెలిసి విద్యార్థులతోపాటు స్కూల్లో టీచర్లంతా ఆశ్చర్యపోయారు. ఎవరి బలవంతం మీదనో పేరిచ్చివుంటాడు తప్ప, తనమీద తనకున్న నమ్మకంతో కాదని దాదాపు అందరూ నమ్మారు, ఒకే ఒక్క వ్యక్తి మినహా! ఆయన ఆ స్కూల్ డ్రిల్ టీచర్.

అంతకు కొన్నిరోజుల ముందు ఓ సాయంత్రం ఆ కుర్రాడు పాఠశాల మైదానంలో తన ఈడు పిల్లలు ఆడుకుంటుంటే, ఒక పక్కన కూర్చుని వారి ఆటలు చూస్తున్నాడు. అతని కళ్లలో ఎలాంటి ఆసక్తీ లేదు, అలాగని నిస్తేజమూ లేదు. మైదానంలోకి వెళ్లిన ప్రతిసారీ అతనలా కూర్చునేవుండ డాన్ని డ్రిల్ టీచర్ గిలానీ చాలాసార్లు గమనించారు. అలా డల్‌గా కూర్చోవడం మంచిది కాదని ఆ పిల్లవాడికి హితబోధ చేయాలనుకున్నాడు. నెమ్మదిగా వెళ్లి ఆ కుర్రాడి పక్కన కూర్చున్నాడు.

'ధీరేన్. నీతోటి విద్యార్థులంతా ఆడుకుంటుంటే నువ్వొక్కడివీ ఎందుకిలా ఒంటరిగా కూర్చుంటావ్? వారితో కలిసి ఎందుకు ఆడుకోవడానికి వెళ్లడం లేదు?'

అప్పటిదాకా ఎవరూ ఆ కుర్రాడిని ఆ ప్రశ్న అడగలేదు. ఆ ప్రశ్నకు అతని దగ్గర సమాధానం వుంది. కానీ, ఎవరూ అడగలేదు కాబట్టి నోరు తెరవలేకపోయాడు. ఇప్పుడు టీచర్ అడిగారు కాబట్టి నెమ్మదిగా నోరు విప్పి చెప్పాడు.

'నేను నాలుగో తరగతి దాకా మా ఇంట్లోనే తాతగారి దగ్గర చదువుకున్నాను. ఆతర్వాత స్కూల్లో చేర్చారు. ఇంట్లో ఒంటరిగా చదువుకోవడం అలవాటైంది. నలుగురి మధ్యలో కూర్చుని చదువుకోవాలంటే కష్టంగా వుంది. ఎంత ప్రయత్నించినా అలవాటు కావడం లేదు".

# నీకంటూ ఒక లక్ష్యం ..
# నీకంటూ ఒక విజయం ...

**"నీకంటూ ఒక స్థిరమైన లక్ష్యం వున్నప్పుడు మాత్రమే నీ జీవితం నీ చేతుల్లో వుంటుంది. అస్థిరమైన అభిప్రాయాలు, నిలకడ లేని ఆలోచనలు నీ ఒక్కడి జీవితాన్నే కాదు, నీ కుటుంబాన్నే ఇబ్బందుల్లోకి నెట్టేస్తాయి. నీకంటూ నువ్వు పెట్టుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి నువ్వు చేసే ప్రయత్నమే నీ కృషి" - ప్రొఫెసర్ అబ్దుల్ కలాం**



**పూనే** విశ్వవిద్యాలయం. వేలమంది విద్యార్థులతో కిక్కిరిసిపోయిన యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మాట్లాడుతున్నారు. ఆయన మాటల్లో కఠినమైన పదాలేవీ లేవు. అర్థం కాని గణితమూ ఏమీలేదు. చాలా సరళమైన భాషలో, సొంపైన సంభాషణలా విద్యార్థులకు గెలుపు పాఠం బోధిస్తున్న ఆ మాజీ రాష్ట్రపతి అకస్మాత్తుగా తన ప్రసంగాన్ని ఆపేశారు. విద్యార్థులందరినీ అన్నివైపుల నుంచీ చూస్తూ, చూపుడువేలు చూపిస్తూ ఒక ప్రశ్న అడిగారు. "మీలో ఎంతమంది మీరు భవిష్యత్‌లో నడవబోయే దారిని ఇప్పటికే ఎంచుకున్నారు?" సగం మంది విద్యార్థులు చేతులెత్తారు.

కలాం విక్టరీ సింబల్ చూపిస్తూ మరో ప్రశ్న అడిగారు. "మీలో ఎంతమందికి మీరు నడవదల్చిన దారి మీద స్పష్టత వుంది?" ఈసారి నాలుగో వంతు విద్యార్థులు మాత్రమే చేతులెత్తారు. కలాం తన రెండు చేతుల్నీ కలుపుకుంటూ, తన సహజమైన శైలిలో వారికేసి చూస్తూ చివరి ప్రశ్న అడిగారు.

"మీలో ఎంతమందికి మీరెంచుకున్న రంగంలో స్థిరపడగలమని, విజయాలు సాధించగలమని నమ్మకం వుంది?" ఈ ప్రశ్నకు సమాధానంగా చేతులెత్తినవారి సంఖ్య చాలా స్వల్పంగా వుంది. కలాం తిరిగి తన ప్రసంగం కొనసాగించారు.

"నేను మిమ్మల్ని అడిగిన మూడు ప్రశ్నలూ వేర్వేరుగా అడిగినప్పటికీ, నిజానికి అన్నీ కలిపి ఒక్కటే ప్రశ్న. కానీ, మీరు ఒక్కో ప్రశ్నకి ఒక్కో విధంగా స్పందించారు. మీరు భవిష్యత్‌లో నడవదల్చిన దారి అంటూ ఒక మార్గాన్ని ఎంచుకున్నారంటేనే ... ఆ దారిలో మీరు తొలి విజయాన్ని సాధించినట్లు లెక్క. మీకంటూ ఒక రంగాన్ని ఎంచుకున్నారంటేనే ... మీకా రంగం గురించి సరైన అవగాహన

# మీకున్న అర్హతలతో మీరేం సాధించే వీలుంది?

**ప్రతి మనిషికీ తనకంటూ కొన్ని అర్హతలుంటాయి. ఇవి ఖచ్చితంగా విద్యార్హతల రూపంలోనే వుండితీరాల్సిన పని లేదు. నైపుణ్యాలకు విద్య ఎంత అవసరమో, సర్టిఫికెట్ల విద్యతో సంబంధం లేకుండా కూడా అనేక నైపుణ్యాలు పట్టుబడతాయి. ఇలా మీకున్న అర్హతలతో మీరేం సాధించడానికి అవకాశాలుంటాయో ఈ వ్యాసంలో తెలుసుకోండి.**

**ఈ పుస్తకం** చదువుతున్నవారంతా ఒకే విధమైన విద్యార్హతలున్నవారు కాదు. అలాగే, ఒకేలాంటి అభిప్రాయాలు, ఆలోచనలున్నవారు కూడా కాదు. కానీ, అందరూ స్వేచ్ఛగా ఎవరికి అనువైన జీవితాన్ని వారు జీవిస్తున్నారు. తమ కుటుంబాలు నిలుపుకోవడానికి కావల్సిన ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారు; సమాజంలో అందరితోపాటే భాగమవుతున్నారు. భిన్న సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, భాషలున్న భారతదేశంలో ఎలాగైతే మనుషులంతా కలసికట్టుగా వుంటున్నారో, భిన్న అర్హతలున్నవారు కూడా కలసికట్టుగానే జీవిస్తున్నారు.

అర్హతలంటే చాలామంది విద్యార్హతలేనని భావిస్తుంటారు. అకడమిక్ క్వాలిఫికేషన్లను మాత్రమే అర్హతలుగా చూస్తుంటారు. నిజానికి అకడమిక్ అర్హతలకీ, పనితీరుకూ ఎలాంటి సంబంధం లేదు. జ్ఞానాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవడానికి, ఆర్గనైజ్డ్‌గా పనిచేయడానికి విద్యార్హతలు పనికొస్తాయి. ఈ అర్హతలు అనుభవంగా మారేకొద్దీ అకడమిక్ రూపం నుంచి పూర్తిగా బయటపడతాయి. ఎలాంటి విద్యార్హతలు లేనివారు కూడా అనుభవంతో జీవితంలో పైకొస్తుంటారు. అకడమిక్ అర్హతలున్నవారు, లేనివారు ... ఇద్దరూ చేసే పని ఒక్కటే! ఏ పనిలోనైనా ప్రాక్టికల్‌గా ఉపయోగపడేవి అనుభవాలు నేర్పే పాఠాలే. కెరియర్‌ను ముందుకు నడిపించేవి కూడా అవే.

మనం రోజూ చూసే వందలు, వేలు, లక్షలాదిమంది మనుషులంతా ఒకేలాంటి నేపథ్యాల నుంచి వచ్చినవారు కాదు. విద్యార్హతలు, కుటుంబ, సామాజిక, ఆర్థిక నేపథ్యాలన్నీ వేర్వేరుగా వుంటాయి. కొందరికి యూనివర్సిటీ పట్టాలుంటాయి; కొందరికి హైస్కూల్ సర్టిఫికెట్ కూడా వుండదు. కానీ, ఇద్దరూ కుదురైన జీవితాన్నే అనుభవిస్తున్నారు. దీనికి కారణం – మనుషుల అర్హతల మధ్య జరుగుతున్న సమన్వయమే! ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్, ఒక సాధారణ గ్రాడ్యుయేట్, ఒక ఆఫీస్ బాయ్ ... అందరి అకడమిక్ క్వాలిఫికేషన్స్ వేర్వేరు. కానీ, ఆఫీసులో పని పంచుకునే విషయంలో అందరి మధ్యా సమన్వయం సాధించుకోవడం వల్లనే ఆఫీసు సవ్యంగా పనిచేస్తోంది. ఎవరికివారు తమ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Akasam+Nee+Haddura**

* * *